క్లుప్తంగా

మటన్ షాపు యజమానికి జరిమానా

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: స్థానిక దుర్గాబాయి దేశ్ ముఖ్ కాంప్లెక్స్‌కు ఆనుకొని ఉన్న మటన్ షాపులలో కొందరు యజమానులు అనారోగ్యానికి గురైన మేకలు, గొర్రెలను కోసి అమ్ముతున్నట్లు మున్సిపల్ అధికారులకు ఇటీవల వినియోగదారులు ఫిర్యాదు చేశారు. దీంతో శనివారం అక్కడికి శానిటరీ ఇన్‌స్పెక్టర్ రవీందర్‌రెడ్డి వెళ్లి పరిశీలించారు. ఓ యజమాని పట్టుబడగా రూ.రెండు వేలు జరిమానా విధించారు. అనంతరం పసుపుపచ్చ రంగులోకి మారిన మాంసాన్ని స్వాధీనం చేసుకుని కోయిల్‌కొండ ఎక్స్ రోడ్‌లోని డంపింగ్ యార్డుకు తరలించి పూడ్చివేశారు. కార్యక్రమంలో మున్సిపల్ జవాన్లు బాలరాజు, సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

27న సర్వసభ్య సమావేశం

గండీడ్: గండీడ్ మండల సర్వసభ్య సమావేశాన్ని ఈనెల 27న నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ రూపేందర్‌రెడ్డి శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 11 గంటలకు సమావేశం ఉంటుందని ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి హాజరు కానున్నట్లు వివరించారు. ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, సంబంధిత శాఖ అధికారులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

ఉపాధ్యాయుల బదిలీలు చేపట్టాలి

అడ్డాకుల: ప్రభుత్వ పాఠశాలల్లో పని చేసే ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించి వెంటనే బదిలీలు చేపట్టాలని టీపీయూఎస్ మూసాపేట మండల అధ్యక్షుడు రవినాయక్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పాఠశాలల్లో సరైన వసతులను కల్పించాలని కోరారు. ఉపాధ్యాయులు లేని చోట వలంటీర్లను ఏర్పాటు చేయాలన్నారు. పీఆర్‌సీని ప్రకటించే లోపు ఐఆర్‌ను ఇవ్వాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న డీఏ, ఏరియర్స్‌ను మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.

పాత దుస్తులు, బుక్స్ అందజేత



మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: స్థానిక రెండు, మూడో వార్డుల పరిధిలో శనివారం 'రెడ్యూస్-రీయూజ్-రీసైకిల్' (ఆర్‌ఆర్‌ఆర్) పై మహిళా సంఘం సభ్యులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎనుగొండ, అప్పన్నపల్లిలో దాతలు పాత చీర, ప్యాంటు, షర్ట్‌తో పాటు ఐదోతరగతి టెక్స్ట్, నోట్ బుక్స్ అందజేశారు. అనంతరం అక్కడికక్కడే వీటిని పేదలకు తిరిగి పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్‌ఆర్‌ఆర్ సూపర్‌వైజర్లు మహేందర్, ఉమ, ఆర్‌పీ సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

చెక్కుల అందజేత



అడ్డాకుల: మూసాపేట మండలానికి చెందిన నలుగురు లబ్ధిదారులకు ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సీఎం సహాయనిధి చెక్కులను శనివారం పంపిణీ చేశారు. సహాయనిధి నిరుపేదలకు అండగా నిలుస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ ఇంద్రయ్య సాగర్, పార్టీ అధ్యక్షుడు లక్ష్మీనర్సింహ, కోఆప్షన్ మదీనా జమీర్, నాయకులు కొండయ్య తదితరులు ఉన్నారు.

డివైడర్‌ను ఢీకొన్న లారీ



రాజాపూర్: మండల కేంద్రంలో శనివారం లారీ అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టి బోల్తా పడింది. జాతీయ రహదారిపై ప్రధాన చౌరస్తాలో పెబ్బేర్ నుంచి హైదరాబాద్‌కు నూకల లోడ్‌తో వెళ్తున్న సదరు లారీ రోడ్డుకు అడ్డుగా పడటంతో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. దీంతో స్థానిక పోలీసులు, హైవే మెయిన్‌టెనెన్స్ సిబ్బంది లారీలోని నూకల బస్తాలను మరో లారీలోకి లోడ్ చేశారు. లారీని రోడ్డుపై నుంచి తొలగించడంతో ట్రాఫిక్ క్లియర్ అయ్యింది. కాగా ఘటనలో లారీ డ్రైవర్‌కు స్వల్పగాయాలు అయ్యాయి. దీంతో చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

చెన్నయ్య మృతికి సంతాపం

మిడ్జిల్: మండల కేంద్రానికి చెందిన పెద్ద బజారు చెన్నయ్య మృతి చెందడంపై శనివారం బస్టాండ్ వద్ద అఖిల పక్షం ఆధ్వర్యంలో నివాళి అర్పించారు. ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఎంపీపీ సుదర్శన్, ఎంపీటీసీ గౌస్, కాంగ్రెస్ అధ్యక్షుడు అల్వాల్‌రెడ్డి, నాయకులు వెంకట్‌రెడ్డి, బాలయ్య, సంపత్, రాజేశ్వర్, తిరుపతి ,అశోక్, బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఎకరాకు నీరందిస్తాం

- పాలమూరు- రంగారెడ్డితో
- మండు వేసవిలోనూ సాగునీటి గలగలలు వినిపిస్తాం
- మంత్రి శ్రీనివాస్‌గౌడ్



కోటకదిరలో చిన్నారులతో కలిసి చెక్క భజన చేస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

మహబూబ్‌నగర్ రూరల్: పాలమూరు – రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులు త్వరలో పూర్తి చేసి కోటకదిర సహా ఈ ప్రాంతంలోని ప్రతి ఎకరాకు పుష్కలంగా సాగునీటిని అందిస్తామని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. జిల్లా అంతటా వేసవి కాలంలోనూ సాగునీటి గలగల వినిపించేలా చేస్తామన్నారు. గళగళలు వినిపించేలా చేస్తామని పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని కోటకదిర గ్రామంలో నూతనంగా నిర్మించిన కోట మైసమ్మ, రేణుకా ఎల్లమ్మ దేవాలయాల ప్రారంభోత్సవం, విగ్రహాల ప్రతిష్ఠాపన, బొడ్రాయి పున: ప్రతిష్ఠ కార్యక్రమాలకు సతీసమేతంగా ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. వారికి గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. కోట మైసమ్మ ఆలయంలో మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బోనాల ఊరేగింపులో పాల్గొన్నారు. చిన్నారులతో కలిసి కొద్దిసేపు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని ఉత్సాహ పరిచారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గ్రామస్తులను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ ఒకప్పుడు గ్రామంలో ఉపాధి అవకాశాలు లేక అనేక మంది వలసలు వెళ్లేవారని, తెలంగాణ ఏర్పడిన తర్వాత వారంతా తిరిగి వచ్చారని తెలిపారు. ప్రస్తుతం గ్రామాలు కళకళలాడుతున్నాయని అన్నారు. తాగునీటికి ఇబ్బందులు పడిన దుస్థితి నుంచి నేడు శ్రీశైలం నుంచి కృష్ణానదిని తీసుకువచ్చి శుద్ధమైన మిషన్ భగీరథ జలాలను అందిస్తున్నామని తెలిపారు. మన్యంకొండ దేవాలయం వద్ద ఒకప్పుడు కనీస వసతులు ఉండేవి కాదని, ఇప్పుడు అద్భుతంగా తీర్చిదిద్దామని అన్నారు. త్వరలో రోప్ వే, హరిత హోటల్, ఏసీ కల్యాణ మండపం అందుబాటులోకి వస్తాయని అన్నారు. సమీపంలోని హైవే పక్కన నిర్మించిన డబుల్ ఇళ్లను త్వరలోనే లబ్ధిదారులకు అందిస్తామని అన్నారు. మౌలిక వసతులు, అన్ని రకాల సౌకర్యాలను కల్పించడం వల్ల భూముల విలువలు అమాంతం పెరిగాయని తెలిపారు. కుల మతాలకు అతీతంగా ప్రజలందరికీ సేవలు అందించడమే లక్ష్యంగా ముందుకు పోతున్నామని అన్నారు. అభివృద్ధి నిరోధకుల విషయంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బి.రాజేశ్వర్‌గౌడ్, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు మల్లు దేవేందర్‌రెడ్డి, సర్పంచ్ మల్లు రమ్య, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు అల్లావోద్దీన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నర్సిములు, మండల కోఆప్షన్ సభ్యుడు మస్తాన్, రాజేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వారిద్దరూ పెళ్లిచేసుకోవాలనుకున్నారు..

అంతలోనే పిడుగులాంటి వార్త

జడ్చర్ల: వారిద్దరూ ప్రేమించుకున్నారు. పెళ్లిచేసుకోవాలని నిర్ణయించుకున్నారు. ఈ మేరకు పోలీసుల ఆశ్రయించారు. కానీ ఇంతలోనే ఓ పిడుగులాంటి వార్త వారిని దిగ్భ్రాంతికి గురిచేసింది. వివరాలు ఇలా ఉన్నాయి. జడ్చర్ల మండలానికి చెందిన ఓ యువకుడు(21),మిడ్జిల్ మండలానికి చెందిన ఓ యువతి(19) కొంతకాలంగా ప్రేమించుకుంటున్నారు. మేజర్లు కావడంతో పెళ్లి చేసుకునేందుకు శనివారం జడ్చర్ల పోలీసులను ఆశ్రయించారు. దీంతో పోలీసులు ఇరువురి తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చి పిలిపించారు. వారు పోలీస్ స్టేషన్‌కు చేరుకుని తమ పిల్లలను చూసి ఒక్కసారిగా ఖంగుతిన్నారు. నోట మాటరాని పరిస్థితిలో పడ్డారు. ఎందుకంటే ప్రేమించుకున్న తమ పిల్లలు వరుసకు అన్నా చెల్లెలు అవ్వడమే... దీంతోవారికి నచ్చజెప్పారు. ఇద్దరి తాతలు సొంత అన్నదమ్ములు అని వివరించారు. దీంతో యువతి, యువకుడు దిగ్భ్రాంతికి గురయ్యారు. చేసేదేమీ లేక వారికి, వారి కుటుంబ సభ్యులకు పోలీసులు కౌన్సెలింగ్ ఇచ్చి ఇళ్లకు పంపించి వేశారు.

వ్యక్తి అదృశ్యం : కేసునమోదు

జడ్చర్ల: ఓ వ్యక్తి అదృశ్యమైన ఘటన మండలపరిధిలో చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి.. నెక్కొండ గ్రామం వద్ద కూలీ పనులు చేసేందుకు వచ్చిన కర్ణాటక రాష్ట్రం కమలానగర్ తడస్ గ్రామానికి చెందిన శంకర్ జానప్ప లమాని(55) శుక్రవారం రాత్రి నుంచి కనిపించకుండా పోయాడు. దీంతో అతడి కుమారుడు విష్ణు లమాని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

పెద్దచెరువు వద్ద స్థలాల పరిశీలన



మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: జిల్లా కేంద్రంలోని పెద్ద చెరువు వద్ద మినీట్యాంక్‌బండ్ పనులు కొనసాగుతున్నాయి. పట్టణంలో నుంచి వచ్చే మురుగు అందులో చేరకుండా చుట్టూ తవ్వి సిమెంట్‌తో పెద్ద కాల్వను పక్కాగా నిర్మిస్తున్నారు. అయితే బీకేరెడ్డికాలనీలోని ఫంక్షన్ హాలు వెనుక భాగంలో తమ ప్లాట్లు కోల్పోతున్నామంటూ సుమారు 20 మంది యజమానులు ఇటీవల ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. శనివారం అక్కడికి ఆర్‌డీఓ అనిల్ కుమార్ వెళ్లి పరిశీలించారు. న్యాయం చేయాలని ప్లాట్ల యజమానులు వేడుకున్నారు. అర్బన్ తహసీల్దార్ పార్థసారథి, మున్సిపల్ కమిషనర్ డి.ప్రదీప్ కుమార్, టీ పీఓ శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఓటర్ కార్డుకు దరఖాస్తు చేసుకోండి



మాట్లాడుతున్న తహసీల్దార్ శ్రీనివాస్

బాలానగర్: అర్హులైన ప్రతి ఒక్కరు ఓటరు గుర్తింపు కార్డు కోసం దరఖాస్తు చేసుకోవాని తహసీల్దార్ శ్రీనివాస్ అన్నారు. ఈ మేరకు బీఎల్‌ఓలతో ఇంటింటి సర్వే నిర్వహించి అవగాహన కల్పించనున్నట్లు శనివారం తెలిపారు. ఇప్పటివరకు దరఖాస్తు చేసుకున్న వారు పత్రాలను బీఎల్‌ఓలకు అందజేయాలని సూచించారు. సవరణల ప్రక్రియపై బీఎల్‌ఓలు ఓటర్లకు అవగాహన కల్పించాలని సూచించారు. రెవెన్యూ కార్యాలయంలో అధికారుల సమక్షంలో వారికి దిశానిర్దేశం చేశారు. ఇప్పటివరకు దరఖాస్తు చేసుకున్న వారి వివరాలు సేకరించి సోమవారం సాయంత్రంలోగా కార్యాలయంలో సమర్పించాలని సూచించారు.

నేడు పట్టణంలో విద్యుత్ అంతరాయం

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): పట్టణంలో ఆదివారం విద్యుత్ అంతరాయం ఉంటుందని టౌన్ 3 ఏఈ భగవంతయ్య శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. పద్మావతికాలనీ ఫీడర్, మర్లు ఫీడర్ల మేయింటనెన్స్ కారణంగా లక్ష్మీనగర్, పద్మావతికాలనీ, వెంకటేశ్వర కాలనీ, మర్లు ప్రాంతాల్లో ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట దాక విద్యుత్ సరఫరా ఉండదన్నారు. ప్రజలు సహకరించాలని కోరారు.

ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డిపై ఫిర్యాదు



పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న నాయకులు

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్):కౌశిక్‌రెడ్డి క్షమాపణ చెప్పాలని ముదిరాజ్ జర్నలిస్టుల సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకటేష్ డిమాండ్ చేశారు. తెలంగాణ చౌరస్తాలో దిష్టిబొమ్మ దహనం చేశారు. కేసు నమోదు చేయాలని కోరుతూ డీఎస్పీ మహేష్‌కు వినతిపత్రం సమర్పించారు. ఆయా పార్టీల నాయకులు మద్దతు తెలిపారు.

హన్వాడ: ముదిరాజ్‌లపై అనుచిత వాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి చర్యలు తీసుకోవాలని నాయకులు శనివారం హన్వాడ ఠాణాలో ఫిర్యాదు చేశారు. కౌశిక్‌రెడ్డిని వెంటనే బర్తరఫ్ చేయాలన్నారు. నాయకులు పాల్గొన్నారు.

నవాబుపేట: మండలంలో నాయకులు దిష్టిబొమ్మ దహనం చేశారు. తహసీల్దార్‌కు వినతిపత్రం అందించారు. నాయకులు నర్సింహ, సత్యం, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

జడ్చర్ల టౌన్: కౌశిక్‌రెడ్డి, అతడి అనుచరులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి.మురళి డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలో ర్యాలీ నిర్వహించి దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. మండల అధ్యక్షుడు నరసింహ, నాయకులు పాల్గొన్నారు.

ప్రజాసమస్యలు పట్టించుకోని ప్రభుత్వం

జడ్చర్ల టౌన్: దశాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ప్రజాసమస్యలను మాత్రం గాలికొదిలేసిందని రైతుసంఘం రాష్ట్ర నాయకులు రాములు ఆరోపించారు. శనివారం ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో మండలంలోని పలు గ్రామాల్లో సమస్యలపై సర్వే నిర్వహించారు. సర్వేనుద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రజలు అనేక సమస్యలతో సతమతమవుతుండగా ఉత్సవాల పేరుతో ప్రజాధనం వృథా చేశారన్నారు. సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం జడ్చర్ల తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్నామని, ప్రజలు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వ్యవసాయకార్మిక సంఘం జిల్లా నాయకులు జగన్, శివకుమార్, సాయిలు పాల్గొన్నారు.

నాటిన ప్రతి మొక్కనూ సంరక్షించాలి



వెంకటాపూర్‌లో ఉపాధిహామీ పనులను పరిశీలిస్తున్న ఏపీడీ శ్రీపాల్

మహబూబ్‌నగర్ రూరల్: హరితహారంలో నాటిన ప్రతి మొక్క సంరక్షించాలని ఏపీడీ శ్రీపాల్ అన్నారు. శనివారం మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామంలో నర్సరీ, మొక్కలు, కందకాలు తదితర ఈజీఎస్‌లో చేపట్టిన పనులను సర్పంచ్ మంగమ్మతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఏపీడీ మాట్లాడుతూ మొక్కల సంరక్షణ అందరి బాధ్యత అని, వర్షాలు సమృద్ధిగా కురిసిన తర్వాత మొక్కలను విరివిగా నాటేందుకు సిద్ధం కావాలని అన్నారు. టెక్నికల్ అసిస్టెంట్ వెంకటేశ్వర్ రెడ్డి, రాజురెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ శాంతయ్య ఉన్నారు.

రైతుబంధుకు దరఖాస్తు చేసుకోండి

బాలానగర్: నూతనంగా పాస్‌పుస్తకాలు పొందిన వారు వెంటనే రైతుబంధుకు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి ప్రశాంత్ రెడ్డి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. జూలై 3 చివరితేదీ అని వివరించారు. పూర్తి వివరాలకు సంప్రదించాలని సూచించారు.

ఆలయాల అభివృద్ధికి కృషి

మహమ్మదాబాద్: ఆలయాలకు దూపదీప నైవేద్యం పథకంతో మంచి ఆదరణ లభించబోతుందని పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి అన్నారు. తమ ప్రభుత్వం ఆలయాల అభివృద్ధికి కృషిచేస్తోందని అన్నారు. దూపదీపనైవేద్యం పథకం కింద మహమ్మదాబాద్ మండలంలో ఆలయాలకు సంబంధించి నియామక పత్రాలను అందించారు. వీటిలో మహమ్మదాబాద్ శివాలయం, కంచన్‌పల్లి ఆంజనేయస్వామి ఆలయం, గుంగ్యతాండ ఆంజనేయస్వామి ఆలయం, ఎల్కిచెరువుతాండ ఆలయం ఉన్నాయి. కార్యక్రమంలో జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, దేవిజానాయక్ తదితరులు ఉన్నారు.

జిల్లా కేంద్రంలో భారీ వర్షం

- లోతట్టు ప్రాంతాలన్నీ జలమయం
- ఇబ్బందులు ఎదుర్కొన్న ప్రజలు



న్యూటౌన్ చౌరస్తా నుంచి రాజేంద్రనగర్ వరకు రోడ్డుపైనే నీరు

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: జిల్లా కేంద్రంలో శనివారం రాత్రి 7.30 నుంచి 8.30 గంటల వరకు భారీ వర్షం కురిసింది. అలాగే పది గంటల వరకు ఓ మోస్తరుగా పడింది. దీంతో లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. ముఖ్యంగా రామయ్యబౌలి, బీకేరెడ్డికాలనీ, బీఎన్‌రెడ్డికాలనీ, భగీరథకాలనీ, బాలాజీనగర్, న్యూటౌన్, రాజేంద్రనగర్ రోడ్డు తదితర ప్రాంతాల్లో వర్షపునీరు ఎక్కడికక్కడే నిలిచిపోయింది. పాదచారులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కొన్ని ప్రాంతాల్లో వరద నీరు ఇళ్లవరకు వచ్చి గల్లీలన్నీ చిత్తడి చిత్తడిగా తయారయ్యాయి.

ఆర్థికసాయం

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్) : రూరల్ మండలంలోని చౌదర్‌పల్లి గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ కార్యకర్త పెద్దబాయి కుర్మయ్యకు మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అండగా నిలిచారు. కుర్మయ్యకు ఇన్ఫెక్షన్ వల్ల ఓ కాలు తీసివేసిన విషయం తెలుసుకున్న మంత్రి వైద్య ఖర్చుల కోసం రూ. 50వేలు ఆర్థికసాయం అందించారు. భవిష్యత్తులో కుటుంబానికి అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు.

హామీలను అమలు చేయాలి

మహబూబ్‌నగర్ న్యూటౌన్: ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సీఐటీయూ నాయకుడు రాజ్‌కుమార్ డిమాండ్ చేశారు. శనివారం సీఐటీయూ, ఐద్వా ఆధ్వర్యంలో పట్టణంలోని లక్ష్మీనగర్, ఆదర్శనగర్ కాలనీల్లో ఇంటింటి సర్వే నిర్వహించారు. ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పద్మతో కలిసి మాట్లాడారు. ముఖ్యమంత్రి ఆహార భద్రత కల్పిస్తామని చెప్పి రేషన్ కార్డులు జారీ చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను వెంటనే పేదలకు పంపిణీ చేయాలన్నారు. సర్వేలో వచ్చిన అంశాలపై ఈ నెల 26న ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

మండల ఏర్పాటుపై నిర్లక్ష్యం వీడాలి



రిలేదీక్షలో పాల్గొన్న నాయకులు

కోయిల్‌కొండ: గార్లపహాడ్‌ను మండలం చేయడంలో స్థానిక ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి నిర్లక్ష్యం చేయడం సరికాదని వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకవచ్చి మండలాన్ని ప్రకటించాలని జేఏసీ కన్వీనర్ రాము నాయక్, వెంకట్రామిరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని గార్లపహాడ్ గేటు దగ్గర ఏర్పాటు చేసిన రిలేదీక్షలో వారు పాల్గొని మాట్లాడారు. గార్లపహాడ్ మండలం చేయాలంటే 10 గ్రామపంచాయతీల తీర్మానాలు తప్పనిసరిగా తీసుకరావాలని ఎమ్మెల్యే చెప్పడంతో మండలసాధన సమితి ఆధ్వర్యంలో తీసుకువచ్చామన్నారు. ఇప్పుడు ఎమ్మెల్యేను కలవడానికి వస్తే పోలీసులు అడ్డుపడడం దారుణమన్నారు. ఇదే వైఖరి కొనసాగితే రానున్న రోజుల్లో గార్లపహాడ్ చుట్టు పక్కల గ్రామాల ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

భక్తిశ్రద్ధలతో స్కంద పంచమి



ప్రత్యేక అలంకరణలో దేవతామూర్తులు



పూజల్లో పాల్గొన్న భక్తులు

స్టేషన్ మహబూబ్‌నగర్: జిల్లా కేంద్రం శ్రీనివాసకాలనీలోని శ్రీవల్లీదేవసేన సమేత కల్యాణ సుబ్రహ్మణేశ్వర స్వామి దేవాలయంలో శనివారం భక్తిశ్రద్ధలతో స్కంద పంచమి, స్కంద షష్టి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం 6 గంటలకు గణపతిపూజ, పుణ్యాహవాచనం, మండప ఆరాధన, 7 గంటలకు స్వామివారికి ప్రత్యేక అభిషేకం, 9 గంటలకు సుబ్రహ్మణ్య పాశుపత హోమం నిర్వహించారు. ఉదయం 11 గంటలకు కల్యాణం వైభవంగా నిర్వహించారు. పూజా కార్యక్రమాల్లో వందలాదిమంది భక్తులు పాల్గొన్నారు. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త బ్రహ్మాండం గురునాథ్ శర్మ, కౌన్సిలర్ పటేల్ ప్రవీణ్‌కుమార్, కాలనీవాసులు పాల్గొన్నారు.

దయాకర్‌రెడ్డికి ఘన నివాళి



చిన్నచింతకుంట: మండలంలోని పర్కాపురంలో మాజీ ఎమ్మెల్యే దయాకర్‌రెడ్డి ద్వాదశ దినకర్మ కార్యక్రమం శనివారం నిర్వహించారు. జెడ్పీచైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే ఆలవెంకటేశ్వర్‌రెడ్డి హాజరై దయాకర్‌రెడ్డి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. బీఆర్‌ఎస్ జిల్లా మాజీ అధ్యక్షుడు శివకుమార్, ఎంపీపీ హర్షవర్ధన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

మండలాల్లో చినుకులతో సరి



మహబూబ్‌నగర్ (వ్యవసాయం): నైరుతి రుతుపవనాల రాకతో జిల్లాలోని పలు ప్రాంతాలలో అక్కడక్కడ వర్షాలు కురవడంతో రైతులు తొలకరిపై ఆశలు పెట్టుకున్నారు. శుక్రవారం రాత్రి జిల్లాలో వర్ష సూచనలు ఉన్నాయని వాతావరణ శాఖ ప్రకటించడంతో రైతులు వానాకాలం సాగుకు శ్రీకారం చుట్టారు. పలు గ్రామాల్లో పత్తి విత్తు కోవడం మొదలుపెట్టారు. కొన్ని చోట్ల ఇప్పటికే రైతులు విత్తుకోగా.. వర్షం లేక మొలకలు రాలేదు. కొన్నిచోట్ల మొలక వచ్చినా అవి ఎదిగేలా లేకపోవడంతో వాటిని దున్నేసి తిరిగి విత్తుకునేందుకు సిద్ధమవుతున్నారు. జిల్లాలోని పలు ప్రాంతాలలో వర్షం కురిసినా అది స్వల్పంగానే ఉండటంతో ఆందోళన చెందుతున్నారు.

రాజాపూర్: నైరుతీ రుతుపవనాలు ఆలస్యం కావడంతో మండలంలోని రైతులు ఆందోళన చెందుతున్నారు. వర్షం వస్తుందన్న ఆశతో ఒట్టి భూమిలోనే పత్తి విత్తనాలు వేస్తున్నారు. శనివారం రాజాపూర్ మండలంలోని రాయపల్లి, ముదిరెడ్డిపల్లి, తిర్మలాపూర్, చొక్కంపేట్ గ్రామాలకు చెందిన రైతులు ఒట్టి భూమిలోనే పత్తి విత్తనాలు నాటారు.

వాల్‌పోస్టర్ విడుదల

మిడ్జిల్: బీజేపీ ఆధ్వర్యంలో నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో ఆదివారం నిర్వహించ తలపెట్టిన నవసంకల్ప సభ వాల్‌పోస్టర్‌ను శనివారం మండల పరిధిలోని వెలుగొమ్ములలో నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తిరుపతి నిరుపేద ప్రజల సంక్షేమమే మోదీ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. మండల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు. బీజేపీ మండల అధ్యక్షుడు నరేందర్, లక్ష్మయ్య, వాసుదేవ్, బాల్‌రాజ్, తదితరులు పాల్గొన్నారు.

సమ్మెను విజయవంతం చేయండి

మిడ్జిల్: గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని నాయకులు అన్నారు. గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్, సీఐటీయూ ఆధ్వర్యంలో జూలై 6 నుంచి నిర్వహించనున్న సమ్మెను విజయవంతం చేయాలని శనివారం కోరారు. ఈ మేరకు ఎంపీడీఓ సాయిలక్ష్మి, ఎంపీఓ అనురాధ, బోయిన్‌పల్లి, వాడ్యాల్ సర్పంచ్‌లకు సమ్మె నోటీసులను అందజేశారు. యూనియన్ జిల్లా అధ్యక్షుడు కురుమూర్తి, మండల అధ్యక్షుడు యాదయ్య, జంగయ్య, శంకరమ్మ తదితరులు పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ న్యూటౌన్: గ్రామ పంచాయతీ కార్మికుల వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తూ జూలై 6 నుంచి సమ్మెలోకి దిగనున్నట్లు సీఐటీయూ జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి తెలిపారు. ఈ మేరకు శనివారం జిల్లాలోని పలు గ్రామాల సర్పంచులు, పంచాయితీ కార్యదర్శులకు నోటీసులు అందజేసినట్లు వివరించారు. సంఘం నాయకులు పాండు, రాములుగౌడ్, జరీనాబేగం, కొండప్ప, బాలనాగయ్య, తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

... Gandeed Mandal ... Smt.Jamula Bai W/o K.Ramulu, aged 62 years, Occ: House hold R/o H.No. 3-48, Chowderpally Village, Gandeed Mandal, Mahabubnagar Dist. Property ...

... Residential house part of plot No.191 an extent of 100 sq.yards and part of plot No.192 an extent of 100 sq.yards total extent 200 sq.yards in Sy.no.316, situated within the limits of Palkonda, Mahabubnagar ... East : Plot no.190, West : 30 ft road North : Plot no. 191 & 192 remaining part South : 22 ft road

Sd/- K. CHANDRA MOULI
Panel Advocate & Legal Advisor
Mahabubnagar, Cell : 9440330760

బహిరంగ ప్రకటన

... Koilkonda Mandal ... Nakka Govindamma W/o Nakka Venkataiah, aged 53 Years, Occ: Agriculture, R/o H.No. 1-43, Abhangapatnam Village, Koilkonda Mandal, Mahabubnagar Dist, Property ...

... Residential House No. 1-46, an extent of 718.44 sq.yards in Sy.No. 1691, ... RCC Plinth area 1548 sq.fts, ground floor RCC plinth area 875 sqfts, 1st floor RCC plinth area 660 sq.fts. Situated within the limits of Abhangapatnam Village, Koilkonda Mandal, Mahabubnagar Dist.

... East: Land of T. Saraswathi, West: House of K. Anjaneyulu & Wide road, North: House of T. Saraswathi, South: Land of Others.

Sd/- K. CHANDRA MOULI
Panel Advocate & Legal Advisor
Mahabubnagar, Cell : 9440330760

బహిరంగ ప్రకటన

చిట్టబోయినపల్లి గ్రామం, జడ్చర్ల మండలం, మహబూబ్‌నగర్ జిల్లా, తెలంగాణ వద్ద గల సర్వే నం.17 భాగంలోని ఎ.1-27 గుంటలు మరియు సర్వే నం.18 భాగంలోని ఎ.1-13 గుంటలు, మొత్తం ఎ.3-00 గుంటల విస్తీర్ణం గల వ్యవసాయ భూములను గోనెల గోవర్ధన్ తండ్రి గోనెల యాదయ్య నుండి నా క్లయింట్ కొనుగోలు చేయదలిచారని సాధారణ ప్రజలకు ఇందు మూలంగా తెలియజేయడమైనది. సర్వే నం. మరియు విస్తీర్ణం వివరాలు దిగువ తెలిపిన విధంగా ఉంటాయి.

సర్వే నం.	విస్తీర్ణం ఎ-గుంటలు
17/అ1/2/1/2	0-04
17/అ1/5	0-04
17/ఆ/1/2	0-02 ¼
17/ఆ/2	0-02 ¾
17/ఇ1/1	0-06 ½
17/ఈ1/2	0-13
17/ఈ/2	0-06 ½
17/ఉ	0-28
18/అ/1	0-01
18/అ/2	0-01
18/అ/3	0-01
18/అ/4	0-02 ½
18/అ/5	0-02 ½
18/ఆ/1/1	0-00 ¼
18/ఆ/1/2	0-00 ¾
18/ఇ/2	0-01
18/ఇ/3	0-01
18/ఇ/4	0-02 ½
18/ఇ/5	0-02 ½
18/ఈ/1	0-01
18/ఈ/2	0-01
18/ఈ/3	0-01
18/ఈ/4	0-03
18/ఈ/5	0-03
18/ఉ/1	0-03
18/ఉ/2	0-03
18/ఉ/3	0-03
18/ఉ/4	0-09 ½
18/ఉ/5	0-09 ½
మొత్తం	3-00

సదరు ఆస్తిలో మరియు పైన ఏదైనా హక్కు, క్లెయిమ్ లేదా ప్రయోజనం గల ఎవరేని వ్యక్తి లేదా వ్యక్తులు ఈ నోటీస్ ప్రచురణ తేదీ నుండి 7 రోజులలోగా సంబంధిత డాక్యుమెంట్లతో క్రింది సంతకందారును సంప్రదించవచ్చును, లేనట్లయితే నా క్లయింట్ అతని / దాని పేరున సేల్ డీడ్‌ను నమోదు చేసుకొనుట ద్వారా ముందుకు కొనసాగుతారు. ఆ తరువాత ఎటువంటి అభ్యంతరాలు లేదా క్లెయిమ్‌లు లేదా ఇతరత్రా అంగీకరించబడవు.

సం/- జి.వి. మల్లికార్జున రావు
అడ్వకేట్
S.R.T. 270, సనత్‌నగర్, హైదరాబాద్.
సెల్: 9866137083

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.

వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు

అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.

99516 02829
మహబూబ్‌నగర్ జిల్లా: 90102 34478, 90105 22215, 97051 35557, 90108 69797, జడ్చర్ల: 90100 76222
నాగర్‌కర్నూల్ జిల్లా: 90100 06785
వనపర్తి జిల్లా: 90100 68317
జోగులాంబ గద్వాల జిల్లా: 95539 55603
నారాయణపేట జిల్లా: 90109 62007
Office mail : advtmbnr@gmail.com